మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం
13 సెప్టెంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# రాజీ మార్గమే రాజ మార్గం రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో రాజీ పడవచ్చు.






**– జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో 3 వ జాతీయ లోక్ అదాలత్ ను ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.**

**ఖమ్మం సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి:** రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి, సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు తెలుపారు. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 3వ జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం ఖమ్మం న్యాయ సేవా సదన్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 15 లోక్ అదాలత్ బెంచ్‌ల ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఖమ్మం హెడ్ క్వార్టర్ లో 9, సత్తుపల్లిలో 3, మధిరలో 3 బెంచ్ లు ఉన్నాయని అన్నారు. ప్రజలకు వేగంగా, సమర్థవంతంగా న్యాయం అందించేందుకు వీటిని ఏర్పాటు చేశామన్నారు. సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, బ్యాంక్ రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ వైవాహిక వివాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులు, వినియోగదారుల వివాదాలు, రాజీపడదగ్గ కేసులన్నీ లోక్ అదాలత్ లో పరిష్కారం అవుతాయన్నారు. ప్రాచీన కాలం నుంచే మన సంస్కృతిలో సామరస్య పరిష్కార వ్యవస్థలు ఉన్నాయని, లోక్ అదాలత్ అనేది వివాదాలను త్వరగా, తక్కువ ఖర్చుతో ముగించే సరళమైన మార్గమని తెలిపారు. కోర్టు ఫీజులు చెల్లించి ఉంటే వాటిని సంబంధిత పక్షాలకు తిరిగి చెల్లిస్తారని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైన చట్టబద్ధత కలిగి ఉంటుందని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, ధనం ఆదా అవుతుందని, కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, కక్షలు కార్పణ్యాలు లేకుండా రెండు పక్షాలకూ విన్ విన్ ఫలితం లభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఇరుపక్షాల అంగీకారంతో తీర్పు వెలువడటం వల్ల మళ్లీ ఉన్నత కోర్టుల్లో అప్పీలు చేసుకునే అవసరం ఉండదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అన్నారు. గతంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లలో ఖమ్మం జిల్లా న్యాయశాఖ, పోలీసు విభాగం, న్యాయవాదుల సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోనే 5వ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ వంటి మెట్రోపాలిటన్ ప్రాంతాలతో ఈ స్థాయిని సాధించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, సమాజంలో వివాదాలను పరస్పర అవగాహన, ఒప్పందాల ద్వారా పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ అత్యంత ప్రాముఖ్యమైన వేదిక అని అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల బాధితులకు, వివాదంలో ఉన్న ఇరువర్గాలకు సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు చట్టబద్ధమైన శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. చిన్న చిన్న వివాదాలను ఇరుపక్షాలు కూర్చుని మాట్లాడుకోవడం వల్ల న్యాయస్థానాలపై కేసుల భారం తగ్గుతుందని తెలిపారు. పోలీసు శాఖ, బార్ కౌన్సిల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయధికారులు సమన్వయంతో పనిచేసి లోక్ అదాలత్ ద్వారా గరిష్ట సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని అన్నారు. గత లోక్ అదాలత్‌లో దాదాపు 5,800 కేసులు పరిష్కారం కాగా, ప్రస్తుతం 7,800 కేసులు సిద్ధంగా ఉన్నాయని, ఈ సంఖ్యను 10,000 దాటించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివాదాలను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో పరిష్కారం అయిన కేసులకు సంబంధించి చెక్కులను ప్రధాన న్యాయమూర్తి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కోర్ట్ న్యాయమూర్తి వీ. శీనయ్య, ఎస్సీ, ఎస్టీ కోర్ట్ న్యాయమూర్తి పి.పి. కృష్ణార్జున్, కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి మహేష్ నాథ్, బార్ కౌన్సిల్ సభ్యులు ఎం. శ్రీనివాస రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యడ్లపల్లి రమేష్, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి దేవీ మానస, న్యాయమూర్తులు కల్పన, శివరంజని, మురళీమోహన్, జ్యోతిర్మయి, రజని, బిందుప్రియ, ప్రవీణ్, నాగలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్యానెల్ అడ్వకేట్లు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిన్ను నువ్వు మార్చుకుంటే ప్రపంచాన్నే మార్చగలవు.

**– సర్వజ్ఞ ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆకెళ్ల రాఘవేంద్ర.**

**ఖమ్మం సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మంలోని సర్వజ్ఞ జూనియర్ కళాశాలఐఐటి, జేఈఈ, నీట్ అకాడమీ ఆధ్వర్యంలో నూతనంగా చేరిన జూనియర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన తరంగ్ 2026 ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు స్థానిక భ్రమరాంబ గ్రాండ్ ఏసీ కన్వెన్షన్ హాల్లో శనివారం అత్యంత ఉత్సాహభరితంగా, వైభవంగా జరిగాయి. కళాశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, సర్వజ్ఞ విద్యా సంస్థల ముఖ్య ఉద్దేశం విద్యార్థులను కేవలం పరీక్షలకు సిద్ధం చేయడం మాత్రమే కాకుండా, సమాజంలో ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమేనని తెలిపారు. అకాడమిక్స్‌తో పాటు విద్యార్థుల ఆల్‌రౌండ్ ప్రతిభకు తమ కళాశాల ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీమతి కె. నీలిమ మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో ఐఐటీ, జేఈఈ, నీట్ లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధమైన శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. కొత్తగా చేరిన జూనియర్ విద్యార్థులు తమ సీనియర్ల స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇది నీ లైఫ్ నీకు నచ్చినట్లు బ్రతుకు. నీలో హీరోని నిద్రలేపు. నిన్ను తిట్టినోడే తిరిగి గౌరవించేలా చేయి. ఇతరులతో పోల్చుకునే వాడు ఎప్పటికీ హ్యాపీగా ఉండలేడు అని అన్నారు. గురువుల ప్రాముఖ్యతను వివరిస్తూ, పాఠాలు చెప్పడమే కాదు లక్ష్యాన్ని నిర్దేశించి, క్రమశిక్షణను పెంపొందించి, ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఆశయాలకు ఆకారాన్ని ఇచ్చే వారే గురువులు అని పేర్కొన్నారు. అలాంటి గురువులను కలిగి ఉన్న సర్వజ్ఞ విద్యార్థులు అదృష్టవంతులని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, ఎఫ్ఈఎంఏ కన్వీనర్ శ్రీ మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ, నువ్వు జీవితంలో ఎదగాలంటే, నిన్ను నువ్వే మోటివేట్ చేసుకోవాలి అని అన్నారు. నాకు కొంచెం నమ్మకం ఇవ్వు ఈ ప్రపంచాన్నే జయిస్తా అంటూ, విద్యార్థులు ఏదైనా సాధించాలంటే ముందుగా తమపై తమకు నమ్మకం ఉండాలని తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, సంగీత కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ శ్రీ ఆర్.వి. నాగేంద్ర కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఆర్ వి.నాగేంద్ర కుమార్, డైరెక్టర్ కె. నీలిమ, డీన్ జనార్ధన్, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సంఘ సేవతోపాటు సమాజ సేవల భాగస్వాములమవుతాం.

**– పితాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు శెట్టి బలిజ సంఘం.**

**కొత్తగూడెం సెప్టెంబర్ 12 మీ వార్త ఆర్ సి:** భద్రాద్రి కొత్తగూడెం శెట్టి బలిజ సంఘం సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పితాని సత్యనారాయణకు జరిగిన సన్మాన కార్యక్రమం మాట్లాడుతూ శెట్టిబలిజ సంఘం అభ్యున్నతితోపాటు సమాజ హితం కోసం పాటు పడతానని ఈరోజు లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలీనియం ఆధ్వర్యంలో తనకు జరిగిన సన్మానసభలో మాట్లాడారు, దేశానికి స్వాతంత్రం సృష్టించిన కాలము నుండి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలోశెట్టి బలిజిలను బీసీలుగా గుర్తింపు పొందిన వారిని తెలంగాణ రాష్ట్రము లో బీసీజాబితా నుండి తొలగించడం దురదుస్ట కరమని ఆవేదన వ్యక్తపరిచారు, తెలంగాణ రాష్ట్రంలో శెట్టి బలిజలనంత ఏకం చేసి బీసీజాబితాలో చేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా తనకు మరింత బాధ్యత పెరిగిందని బాధ్యతాయుతంగా సంఘం కోసం కృషి చేస్తానని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న లైన్స్ సభ్యులు ప్రెజెంట్ లయన్ దోతి బాబురావు సెక్రెటరీ లయన్ పగడాల నాగేష్ ఆర్ సి లయన్ మండల రాజేశ్వరరావు, ఎం జె ఎఫ్ డిసి లయన్ గబ్బెట రాజయ్య, లయన్ బొక్క శ్రీనివాస్, డిసి లయన్ పల్లపు వెంకటేశ్వర్లు,



లయన్ నవీన్, లయన్ శ్రావణ కుమార్, లయన్ టీ శరత్,దలయన్ ఎం జె ఫ్ రాయల శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలలో నిలుస్తున్న వరద నీరు చిన్నపాటి కుంటను తలపిస్తున్న తీరు విద్యార్థులకు తప్పని ఇబ్బందులు.



**కారేపల్లి సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి:** కొద్దిపాటి వర్షం వచ్చిన పాఠశాల అంగన్వాడీ పరిసరాల్లో వరద నీరు నిలిచి చిన్నపాటి కుంటను తలపిస్తున్న తీరుకు నిదర్శనం. రహదారికి దిగువ భాగంలో ఉండటంతో విద్యార్థులు ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన కారేపల్లి బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం వద్ద నేడు ఇలాంటి పరిస్థితి నెలకొంది. ప్రతినిత్యం అంగన్వాడీ కేంద్రానికి 15 మంది చిన్నారులు,నలుగురు గర్భిణీ స్త్రీలు వస్తుంటారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు 18 మంది విద్యార్థులు చదువుతుండగా, ఇద్దరు ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారు. అయితేవర్షం కురిసిన ప్రతిసారీ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం చుట్టూ నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు బయటకు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు వర్షపు నీటిలో నుంచి బయటకు రావడం,కనీస అవసరాల కోసం వెళ్లడం కూడా కష్టంగా మారుతోందని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రఘుపతి,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాళ్లు విజయలక్ష్మి,అనూష తెలిపారు. పాఠశాల, అంగన్వాడీ కేంద్రం వద్ద నీరు నిలవకుండా అధికారులు వెంటనే పరిశీలించాలని వారు కోరుతున్నారు. లోతట్టు ప్రాంతాన్ని మట్టితో నింపి,వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు చేపట్టి విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది.

## పత్తి మొక్కజొన్న పంటలకు ప్రాణం పోసిన వర్షం.



**కారేపల్లి సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి:** ఆకాశం వైపు ఆశగా చూస్తున్న రైతన్నకు వరుణుడు కరుణించాడు. సింగరేణి మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఉదయం కురిసిన వర్షాలతో పత్తి, మొక్కజొన్న పంటలకు జీవం వచ్చినట్లయింది. వర్షం కోసం ఎదురుచూస్తున్న పొలాలు తడిసి ముద్దవుతుండటంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. కొద్దిరోజులుగా పంటల పరిస్థితిపై ఆందోళన చెందిన రైతులు తాజా వర్షాలతో ఊపిరి పీల్చుకున్నారు. గత నెల రోజులుగా మండలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రధానంగా మొక్కజొన్న పత్తి, పంటలకు 15 రోజులుగా వర్షాలు లేకపోవడంతో దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా పత్తి పంటకు కూడా ప్రస్తుత వర్షం ఎంతో అవసరమని రైతులు చెబుతున్నారు. వర్షాలు లేక నేలలో తేమ తగ్గిపోవడంతో పంటలు వాడిపోతున్న పరిస్థితి నెలకొంది. కొందరు రైతులు బోరు బావుల ద్వారా పంటలను కాపాడుకునేందుకు ప్రయత్నించినప్పటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, నీటి కొరత వంటి సమస్యలు ఎదుర్కొన్నారు. ఈ తరుణంలో శనివారం వర్షం ప్రారంభం కావడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. వర్షపు నీటితో పొలాల్లో తేమ పెరిగి పంటలకు ప్రయోజనం చేకూరుతుందని రైతులు భావిస్తున్నారు. మరికొన్ని రోజులు ఇదే విధంగా వర్షాలు కొనసాగితే మొక్కజొన్న పత్తి పంటలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. వర్షం కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్న రైతన్నలకు కురిసిన వాన కాస్త ఉపశమనం కలిగించింది.

# యువతతో ఆత్మీయంగా మెతుకు ఆనంద్..

**నవాబుపేటలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి సందడి**



**వికారాబాద్ :** నవాబుపేట మండలంలో నిర్వహించిన ఓ ప్రైవేట్ ఫంక్షన్‌కు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో కలిసి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక యువతతో మెతుకు ఆనంద్ ఆత్మీయంగా మమేకమై వారితో కొద్దిసేపు మాట్లాడారు. యువత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఆయన, వారి సమస్యలు, స్థానిక పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా యువతతో సరదాగా ముచ్చటిస్తూ ఆత్మీయ వాతావరణాన్ని నెలకొల్పారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మెతుకు ఆనంద్ కలిసి కార్యక్రమానికి హాజరు కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ ఉత్సాహం నెలకొంది

# కాంగ్రెస్ కరెంట్ కోతలపై రైతుల కన్నెర్ర.






**– కందుకూరులో సబ్‌స్టేషన్ ముట్టడి. రైతులకు అండగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.**

**సత్తుపల్లి సెప్టెంబర్ 12 మీ వార్త అర్ సి:** వేంసూరు ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గం, వేంసూరు మండలం కందుకూరులో విద్యుత్ కోతలకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనకు దిగారు. కందుకూరు, దిద్దుపూడి, భరణిపాడు, లచ్చన్నగూడెం గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసన ర్యాలీ నిర్వహించి సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఏడు గంటల విద్యుత్‌ను కూడా సక్రమంగా సరఫరా చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల ఆందోళనకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడితే కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కేసీఆర్ సవాల్‌గా తీసుకుని, తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందించారని అన్నారు. వ్యవసాయాన్ని దండగ నుంచి పండగగా మార్చి రైతులకు భరోసా కల్పించిన ఘనత కేసీఆర్‌దేననిపేర్కొన్నారు.

**మళ్లీ కరెంట్ కోతలు ఎందుకు?**

రాష్ట్రంలో మళ్లీ విద్యుత్ కోతలు ఎందుకు విధిస్తున్నారని సండ్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల విద్యుత్ అవసరాలపై ముందస్తు ప్రణాళిక లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమేననిలి విమర్శించారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేసైనా రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు.

**ఎరువుల కోసం రైతులను ఇబ్బంది పెట్టొద్దు.**

ఎరువుల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని సండ్ర ఆరోపించారు. యాప్ ద్వారా ఎరువుల పంపిణీ పేరుతో రైతులకు ఇబ్బందులు సృష్టించడం సరికాదన్నారు. చాలామంది రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్లు లేవని, గతంలో మాదిరిగానే కూపన్ల విధానంలో ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

అలాగే ఎరువుల కొరతను ముందుగానే గుర్తించి సరిపడా నిల్వలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.**

వరంగల్ రైతు డిక్లరేషన్‌లో అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కొన్ని పంటలకే పరిమితం చేయడం రైతులను మోసం చేయడమేనని సండ్ర విమర్శించారు. రైతు కూలీలకు అండగా ఉంటామని, రైతు భరోసా పెంచుతామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులను ఇబ్బందుల్లోకి నెట్టకుండా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలనికోరారు.సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రచారం సరికాదుకేసీఆర్ ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి భారీగా నిధులు వెచ్చించి పనులను ముందుకు తీసుకెళ్తే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం స్వల్ప నిధులతో చేపట్టిన పనులకు మొత్తం ప్రాజెక్టు ఘనతను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని సండ్ర విమర్శించారు. రైతులకు కోతలు లేని విద్యుత్ అందించి పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేననిస్పష్టం చేశారు. సండ్ర వెంకట వీరయ్య సబ్‌స్టేషన్‌లోకి వెళ్లి విద్యుత్ సరఫరాకు సంబంధించిన లాగ్‌బుక్‌ను పరిశీలించారు. లాగ్‌బుక్‌ను చూపించేందుకు అధికారులు తొలుత కొంత నిరాకరించడంతో.. విద్యుత్ సరఫరా పరిస్థితిపై మరిన్ని అనుమానాలు వ్యక్తమయ్యాయి. అనంతరం లాగ్‌బుక్‌ను పరిశీలించిన సండ్ర.. రైతులకు వాస్తవంగా ఎంతసేపు విద్యుత్ సరఫరా అవుతుందో, ఎంతసేపు అంతరాయం ఏర్పడుతుందో వివరాలను పరిశీలించారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా తప్పించుకునే ధోరణి విడనాడి.. తక్షణమే కోతలు లేని విద్యుత్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కందుకూరులో రైతులతో ప్రారంభమైన ఈ ఆందోళన ఆరంభం మాత్రమేనని, విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతులతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని సండ్ర వెంకట వీరయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సత్తుపల్లి మండల క్రీడల్లో వి.వి. వాణి విద్యాలయాల విద్యార్థుల ప్రతిభ.





**సత్తుపల్లి సెప్టెంబర్ 12 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సదాశివునిపేటలో నిర్వహించిన సత్తుపల్లి మండల స్థాయి క్రీడా పోటీల్లో సత్తుపల్లి వి.వి. విద్యాలయం, వాణి విద్యాలయం విద్యార్థులు కబడ్డీ, ఖో-ఖో, అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రతిభ కనబరిచి పలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు.సీనియర్ బాలుర కబడ్డీ జట్టు, సీనియర్ బాలుర ఖో-ఖో జట్టు, సీనియర్ బాలికల ఖో-ఖో జట్టు ప్రథమ స్థానాలు సాధించగా, జూనియర్ బాలుర ఖో-ఖో జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది, అథ్లెటిక్స్‌లో అండర్-14 బాలికల 100 మీటర్ల పరుగు విభాగంలో శ్రీజ ద్వితీయ స్థానం, జూనియర్ బాలికల 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్‌లో శ్రీ తేజు వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. సీనియర్ బాలికల 100 మీటర్ల పరుగు విభాగంలో పవిత్ర ద్వితీయ స్థానంలో నిలిచారు,400 మీటర్ల పరుగు బాలుర విభాగంలో రిషి ప్రథమ స్థానం, నాగ కీర్తన్ ద్వితీయ స్థానం సాధించారు. సీనియర్ బాలుర లాంగ్ జంప్‌లో రిషి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.సీనియర్ బాలికల షాట్‌పుట్‌లో జె. పవాని ద్వితీయ స్థానం, పి. తేజస్విని తృతీయ స్థానం, డిస్కస్ త్రోలో పి. తేజస్విని తృతీయ స్థానం సాధించారు. సీనియర్ బాలుర షాట్‌పుట్, డిస్కస్ త్రో విభాగాల్లో ఫరూక్ తృతీయ స్థానాలు సాధించారు. మండల స్థాయి పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావడంపై పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విజేతలను అభినందిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం మీద అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి మహిళా రక్షణ సంఘటి డివిజన్ అధ్యక్షురాలు సిహెచ్. సుజాత.



**చర్ల సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండల కేంద్రంలోని శ్రీ స్వప్న వారాహి అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో మహిళా రక్షణ సంఘం చర్ల మండల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భద్రాచలం మహిళా రక్షణ సంఘం డివిజన్ అధ్యక్షురాలు సిహెచ్. సుజాత పాల్గొని మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడారు. చర్ల మండలంలోని మహిళలు, బాలికల భద్రతకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, అసభ్య ప్రవర్తన, గృహహింస వంటి ఘటనలను అరికట్టడంతో పాటు, బాధిత మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేసే విధంగా వారికి అవసరమైన సహాయాన్ని అందించాలని అన్నారు. ముఖ్యంగా ఆలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు ఉన్న ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఉండటం వల్ల మహిళలు, బాలికలు, విద్యార్థులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, అలాంటి ప్రాంతాల్లోని మద్యం దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆలయాలకు వచ్చే భక్తులు, విద్యాసంస్థలకు వెళ్లే విద్యార్థులు ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చర్ల మండలంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్, మార్కెట్ ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో రాత్రి వేళల్లో పోలీస్ గస్తీని పెంచాలని, అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలు, బాలికలకు తమ హక్కులు, చట్టపరమైన రక్షణపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మహిళల భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను ముందుగానే గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆలయాలు,విద్యాసంస్థల పరిసరాలను మద్యం దుకాణాలకు దూరంగా ఉంచాలని మహిళా రక్షణ సంఘం డిమాండ్ చేసింది.

## వినాయక చవితి పండుగ సందర్భంగా ఐటీడీఏ గిరిజన దర్బార్ రద్దు.

**– ఐటిడిఏ పిఓ బి.రాహుల్.**



**భద్రాచలం సెప్టెంబర్ 12 మన మీ వార్త:** తేదీ 14 సెప్టెంబర్ 26 సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగే గిరిజన దర్బార్ కార్యక్రమం వినాయక చవితి పండుగ సెలవు ఉన్నందున రద్దు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి పండుగ సెలవు ఉన్నందున ఐటీడీఏ యూనిట్ అధికారులు అందుబాటులో ఉండని కారణంగా గిరిజన దర్బార్ కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, ఆదివాసి గిరిజనులు ఎవరు దరఖాస్తుల సమర్పించడానికి ఐటీడీఏ కార్యాలయంకు రాకూడదని ఆయన అన్నారు.

## భవన నిర్మాణంలో ప్రమాదవశాత్తు కార్మికుడి మృతి

**హసన్‌పర్తి :** హసన్‌పర్తి పరిధిలోని ఎస్సార్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. ఇనుపరాడ్డు తలకు గుచ్చుకోవడంతో జార్ఖండ్‌కు చెందిన కార్మికుడు పప్పు కుమార్ (31) చికిత్స పొందుతూ మృతిచెందినట్లు హసన్‌పర్తి పోలీసు ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు.జార్ఖండ్ రాష్ట్రం లాతేహార్ జిల్లా మురుపు ప్రాంతం బాలుగాడి గ్రామానికి చెందిన పప్పు కుమార్ తన సోదరుడు గుడ్డు భుయ్య (38), తోటి మేస్త్రీ ప్రదీప్‌తో కలిసి ఉపాధి కోసం వరంగల్‌కు వచ్చాడు. ఎస్సార్ విశ్వవిద్యాలయ భవన నిర్మాణంలో ఇనుపరాడ్లను వంచే పనులు చేస్తున్నాడు. ఈ నెల 9న ఉదయం 7.30 గంటల సమయంలో భవనంలోని నాలుగో అంతస్తు నుంచి కిందకు, కింది నుంచి పైకి ఇనుపరాడ్లను తరలిస్తుండగా ఓ రాడ్ ప్రమాదవశాత్తు నాలుగో అంతస్తు నుంచి కిందపడి పప్పు కుమార్ తలకు బలంగా గుచ్చుకుంది. తీవ్రంగా గాయపడిన అతడిని వెంటనే అంబులెన్సులో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 10న రాత్రి 10.18 గంటలకు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఘటనపై మృతుడి సోదరుడు గుడ్డు భుయ్య శనివారం హసన్‌పర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహణ కమిటీ ఎన్నికల ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు సెప్టెంబర్ 14లోపు సమర్పించాలి

**జనగామ :** జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జనగామ ఆదేశానుసారం, జిల్లా ఉపాధి కల్పనాధికారి, జనగామ ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహణ కమిటీ సభ్యుల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారిగా నియమించడమైనదని, సమయ ప్రణాళికలో భాగంగా సెప్టెంబర్ 9వ తేదీన అర్హత కలిగిన ఓటర్ల జాబితాను ప్రచురించడమైనదని, జాబితాపై ఏవైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న అర్హత కలిగిన సభ్యులు తమ అభ్యంతరాలు, ఆక్షేపణలను ఈ నెల సెప్టెంబర్ 14వ తేదీలోపు ఎన్నికల అధికారి, జిల్లా ఉపాధి కల్పనాధికారికి, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, అంబేద్కర్ నగర్, జనగామ నందు లిఖితపూర్వకంగా సమర్పించవలసిందిగా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ నెల 15వ తేదీన అందిన అభ్యంతరాలు, ఆక్షేపణలను పరిశీలించి, ఓటర్ల జాబితాలో అవసరమైన మార్పులు, చేర్పులపై అభిప్రాయాలను స్వీకరిస్తారని, అనంతరం తుది నిర్ణయం కోసం సెప్టెంబర్ 16న రాష్ట్ర శాఖకు జాబితాను పంపించనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. సెప్టెంబర్ 19న తుది ఓటరు జాబితాను ప్రచురించడంతో పాటు అదే రోజు ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం ఎన్నికల అధికారి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జనగామ వెల్లడించారు.

## జనగామ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా 'ఫ్రెషర్స్ డే'

**ముఖ్య అతిథిగా హాజరైన సీడీసీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు**




**జనగామ :** జనగామ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రాంగణంలో "ఫ్రెషర్స్ డే" వేడుకలను శుక్రవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. నూతనంగా చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ఘనంగా స్వాగతం పలికారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీసీ చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగించారు. విద్యార్థినులు చిన్నతనం నుంచే లక్ష్యాలను నిర్దేశించుకొని, ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. సమాజంలో లభించే ప్రతి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

## షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళల, బాలికల భద్రతపై అవగాహన సదస్సు

**జనగామ :** జనగామ పట్టణంలోని ఎస్.సి. బాలికల హాస్టల్‌లో షీ టీమ్ ఆధ్వర్యంలో




శనివారం మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై లలిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోక్సో చట్టం, మహిళా రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, టీ - సేఫ్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీ లు అపరిచితులతో పంచుకోవద్దని, ఏవైనా వేధింపులు ఎదురైతే వెంటనే 100 షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, హాస్టల్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలేవి..?

### పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి లేకుంటే విధుల బహిష్కరణ

### ప్రజా హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జి దోర్నాల మల్లేశం హెచ్చరిక



**వికారాబాద్** : వికారాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ప్రజా హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి దోర్నాల మల్లేశం హెచ్చరించారు. కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దోర్నాల మల్లేశం మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులతో నిరంతరం శ్రమ చేయించుకుంటూ, వారికి చెల్లించాల్సిన వేతనాలను మాత్రం నిలిపివేయడం సరికాదన్నారు. కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయకపోతే పారిశుద్ధ్య కార్మికులతో కలిసి విధులను బహిష్కరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్మికుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకునేలా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.

# యువతతో ఆత్మీయంగా మెతుకు ఆనంద్..

### నవాబుపేటలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి సందడి



**వికారాబాద్** : నవాబుపేట మండలంలో నిర్వహించిన ఓ ప్రైవేట్ ఫంక్షన్‌కు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో కలిసి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక యువతతో మెతుకు ఆనంద్ ఆత్మీయంగా మమేకమై వారితో కొద్దిసేపు మాట్లాడారు. యువత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఆయన, వారి సమస్యలు, స్థానిక పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా యువతతో సరదాగా ముచ్చటిస్తూ ఆత్మీయ వాతావరణాన్ని నెలకొల్పారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మెతుకు ఆనంద్ కలిసి కార్యక్రమానికి హాజరు కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ ఉత్సాహం నెలకొంది.

# రాజీ మార్గమే సత్వర న్యాయానికి మార్గం.!

### జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం



**వికారాబాద్** : వికారాబాద్ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం వికారాబాద్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు. జిల్లా పోలీస్ శాఖ తరపున అదనపు ఎస్పీ రాజేష్ మీనా పాల్గొని, లోక్ అదాలత్ నిర్వహణకు పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందించారు. ఈ సందర్భంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అంగీకారం, రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కటి వేదిక అని అధికారులు తెలిపారు. దీని ద్వారా కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి పి. ప్రదీప్ నాయక్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఏ. రాధిక, సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శాంతిలత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. వైష్ణవి, జిల్లా సంక్షేమ అధికారి కె. కాంతారావు, డీఎల్ఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



**పరిగి** : పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి వారి నివాసంలో తమ్మన్నగారి ఉమా రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తమ్మన్నగారి ఉమా రామ్మోహన్ రెడ్డి గారు,యువ నాయకులు, టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి గారు స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

మట్టి వినాయకుల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సంప్రదాయాలను పరిరక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు పరశురాం రెడ్డి, ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్రాములు, రామకృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ రాజ పుల్లారెడ్డి కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం--సత్తుపల్లిడబ్ల్యు పి ఎస్ జి ఏ సమావేశంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు.






**సత్తుపల్లి సెప్టెంబర్ 12 మీ వార్త అర్ సి:** కొత్తగూడెం కొత్తగూడెంలో శనివారం వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యు పి ఎస్ & జి ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్తుపల్లి ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాలో కూడా క్రీడలను నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం సత్తుపల్లి ఏరియా నుంచి క్రీడాకారులు కొత్తగూడెం వరకు ప్రయాణించి క్రీడల్లో పాల్గొనాల్సి వస్తుండటంతో వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.అందువల్ల సత్తుపల్లి ఏరియాలోనే ప్రత్యేకంగా డబ్ల్యు పి ఎస్ & జి ఏ, క్రీడలు నిర్వహించడంతో పాటు, ఏరియా స్థాయిలో ప్రత్యేక క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కొత్తగూడెంలో జరుగుతున్న క్రీడల్లో పాల్గొంటున్న సత్తుపల్లి ఏరియా క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి రిలీవింగ్ లెటర్లను వెంటనే మెయిల్ ద్వారా సంబంధిత అధికారులకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సత్తుపల్లి ఏరియాలో క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని, కొత్తగా ఏర్పడిన ఏరియాకు అనుగుణంగా ప్రత్యేక క్రీడా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ మేనేజర్ తిరుపతి, ఎస్వోటు జీఎం గోవిందరావు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, సత్తుపల్లి ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీలు సముద్రాల సుధాకర్, గట్టయ్య, స్పోర్ట్స్ కెప్టెన్లు ప్రేమ్ కుమార్, రత్నా, జేవీఆర్ ఫిట్ సెక్రటరీ సీతారామరాజు, ఇక్బాల్, అప్సర్ పాషా, దీపక్, కుమార్, నవీన్, గణేష్, తిరుపతి, శ్రీధర్, యాకుబ్, నజార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసిన పాపానికి ప్రజలకు ఇది శాపమా ఇచ్చిన హామీలు నెరవేర్చడం నేరమా.



**చర్ల సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి:** కాంగ్రెసు ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజల కోసం పోరాటాలు చేస్తే అరెస్టులు సస్పెండ్సులు కుల రాజకీయాలు చేసి ప్రజలను పక్క దారి పట్టిస్తున్నారు అని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెసు ప్రభుత్వం 6 గ్యారంటీలు 420 హామీలు 100 రోజుల్లో నెరవేర్చుతాముఅని చెప్పి 1000 రోజులు అయిన అమలు చేయడం లేదు వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ప్రజల కోసం నల్ల చొక్కాలతో నిరసన తెలుపుతూ అసెంబ్లీకి వెళ్ళుతున్నా ఎమ్మెల్యేలను ఎంఎల్సిలను అసెంబ్లీలోకి శాసన సభ సభ్యులను వెళ్ళనీయకుండా అడ్డుకొని పోలీసులతో కొట్టించడం మహిళలని చూడ కుండా చీరలు లాగడం ప్రజాస్వామ్యాని తుంగలో తొక్కి వీటి అన్నీటిని పక్క దారి పట్టించుటకు కుల రాజకీయాలు చేయడం తెలంగాణ రాష్ట్రం సాధించి దళితుల కోసం దళిత బంధు 10 లక్షలు ఇచ్చిన కెసిఆర్ మీదకి దళితులను పంపించడం ఎంతటి అన్యాయం కొంత మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కెసిఆర్ చావును కోరుకోవడం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఎటుపోతుంది గిరిజనుల కోసం 4 లక్షల 50 వేల ఎకరాల పోడు భూములకు లక్ష 50 వేల గిరిజనులకు పోడు భూములకు పట్టాలు మంజూరు చేశారు కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 3 సంవత్సరాల అయిన గిరిజనులకు చేసింది ఏమి లేదు బీసీలకు లక్ష రూపాయలు బీసీ బంధు యాదవులకు జాలర్లకు రజకులకు పద్మశాలీలకు రాష్ట్రంలో కులాల వారిగా కూడా జీవనోపాధి కలిపించాడు కెసిఆర్ జూన్ 2 న ఇందిరమ్మ ఇళ్లు లక్ష 50 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు గతంలో ఇచ్చిన ఇళ్లకు ఇంత వరకు లాస్ట్ ఫేమెంట్ లక్ష 60 వేలు లేవు ఆగష్టు 15 న వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ఫెన్షన్లు ఎటు పోయాయి 60 సంవత్సరాలు నిండిన ముసలి వాళ్లు పెన్షన్లు వస్తాయని ఎదురు చూస్తున్నారు వారి ఆశ అందని ద్రాక్ష పండ్లులా ఉంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు ఉద్యోగులకు పిఆర్సీ లేదు డిఏ లు లేవు మహిళలకు తులం బంగారం లేదు 500 లకు గ్యాస్ లేదు ప్రతీ మహిళకు 2500 రూ లేవు రైతు కూలీలకు 12 వేలు ప్రతీ ఆటోడ్రైవలకు 12 వేలు లేవు కెటిఆర్ కిట్టు రైతు భీమా కళ్యాణ్ లక్ష్మి షాదిముబారాక్ పథకాలు అపేసారు ప్రజల గురించి కాని రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచన చేయకుండా స్వంత పార్టీ గొడవలతో కాలక్షేపం చేస్తున్నారు ప్రజల సమస్యల పై బిఆర్ఎస్ పార్టీ 7 రోజుల పోరాటం ప్రజల్లో చైతన్యం వచ్చింది బిఆర్ఎస్ పార్టీ ప్రజల తరుపున హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము నిరంతరం ప్రజల కోసం పోరాటాలు చేస్తాము.

# సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో.






- అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతిలి
- సభ ఘనంగా నిర్వహించారు.
- సీతారాం ఏచూరి జీవితం ఎందరికో ఆదర్శప్రాయం.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి.

**సత్తుపల్లి సెప్టెంబర్ 12మీ వార్త అర్ సి:** స్థానిక సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ద్వితీయ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం సభలో కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు లు మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థి దశ నుండి అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. నిరంతరం శ్రామిక జీవుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. భారతదేశంలో ఉన్న రాజకీయాలు పెను మార్పులకు గురవుతున్నాయని, కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం చట్టాలను తన ఇష్టం వచ్చినట్టు మార్చుతూ ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సంస్థలన్నిటిని ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు అమ్మటానికి పావులు కదుపుతోందని, ఈ చర్యలను ప్రజలంతా ఐక్య పోరాటాలతో అడ్డుకోవాలని ప్రజా వ్యతిరేక విధానాలను బలవంతంగా అమలు చేస్తే ఏమవుతుందో మన చుట్టుపక్కలున్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల పరిస్థితిలను ప్రధాని మోడీ పరిశీలించాలన్నారు. ప్రజలను తిప్పలుపెట్టే ప్రభుత్వాలు మనుగడ సాగించలేవన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పార్లమెంట్లో గొంతెత్తి నినదించడమే కాకుండా, తన వాదనా పటిమతో ప్రత్యర్థి నాయకుల మెప్పును పొందిన గొప్ప దార్శనికు డు సీతారాం ఏచూరి ప్రపంచంలో అన్ని పార్టీలు గుర్తించిన మార్క్సిస్టు మేధావి ఏచూరి అని అన్నారు. అన్ని పార్టీల నాయకులు సైతం అభిమానించే వ్యక్తిత్వం ఆయన సొంతమన్నారు. అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం రావడంలో ప్రముఖపాత్ర వహించారని చెప్పారు. అభ్యుదయ భావాలు, విప్లవ పోరాటాల కలబోత ఏచూరి అని కొనియాడారు. బిజెపి అనుసరిస్తున్న వైఖరులను ధైర్యంగా ఎదుర్కొని ఇండియా బ్లాక్ ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. మతోన్మాద బిజెపితో దేశానికి ప్రమాదం ఎలా పొంచి ఉందో అందరికీ తెలియజేశారన్నారు. ఏచూరి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వర రావు రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, సిఐటియు నాయకులు మాచర్ల గోపాల్, చావా రమేష్, మోరంపూడి వెంకట్రావు ఓలేటి శ్రీహరి, చెరుకూరి శ్రీనివాస్, గుదే రాము, వలి,భాస్కర్, వెంకటేశ్వరరావు, జిలాని, రఫీ, రాము, రామకృష్ణ వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించవచ్చు భద్రాచలం వాసి కొసరాజు రామ్మోహన్.

**చర్ల సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి:** విద్యార్థులు చదువుకొని ప్రయోజకులు కావాలని ఇందుకు గాను ఇప్పటి నుండే ఖచ్చితమైన ప్రణాళిక రూపొందించు కోవాలని భద్రాచలం పట్టణానికి చెందిన కొసరాజు రామ్మోహన్ అన్నారు. తన మనవడు, కొసరాజు గోపికృష్ణ శైలజ దంపతుల కుమారుడు సాయి గగన్ జన్మదినం సందర్భంగా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం, శబరి బాలికా నిలయ విద్యార్థులకు స్టీల్ బోజన ప్లేట్స్, పండ్లు, పెన్నులు, బిస్కట్స్ ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వనవాసీ కొమరం భీం విద్యార్ధి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన సమావేశంలో రామ్మోహన్ విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడాను. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తాము ఏమి కావాలో చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేసించుకొని ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించవచ్చని అన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తమను ఎంతగానో ఆకట్టుకుందని అందుకే మనవడి జన్మదినం సందర్భంగా వితరణ అందచేసినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ చదువులపై శ్రద్ద పెట్టి సంస్దతో పాటు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ వనవాసీ విద్యార్థులకు దాతలు అందచేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగ పరుచుకొని దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా చదువుపై దృష్టిసారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని అన్నారు. విద్యతోనే వినయం విదేయత





వస్తుందని, కుటుంబంలో ఒక్కరు చదువుకొని జీవితంలో స్దిరపడితే ఆకుటుంభం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అందుకే తాను విద్యపై దృష్టిసారించి పేద విద్యార్థులకు సహకారమందించడంతో పాటు వారిని ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. వనవాసీ సంస్ద ఏ ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం పొందదని, కేవలం దాతల ద్వారానే నడుస్తుందన్నారు. గిరిజనుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి కొరకు పాటుపడే సంస్దకు దాతలు తమవంతు సహకారమందించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో రామ్మోహన్ సతీమణి రమాదేవి, నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ లు వరలక్ష్మి, సంతోష్ పాల్గొన్నారు.

**శబరి బాలికలకు దుస్తుల పంపిణీ.**

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని చర్లలోని వనవాసీ శబరి బాలికా విద్యార్ది నిలయ బాలికలకు వస్త్ర వ్యాపారి గుండెల రమేష్ - రత్నకుమారి దంపతులు దుస్తులను పంపిణీ చేసారు. శనివారం కొమరం భీం విద్యాలయంలో కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడారు. తెలంగాణా రాష్ట్రంలో వనవాసీ తరపున మొట్టమొదటి బాలికా విద్యార్థి నిలయం చర్లలో ప్రారంభించామని తెలియచేసారు. గిరిజన విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధికి వనవాసీ అనేక సేవ కార్యక్రమాలను చేస్తోందన్నారు. ఇందులో బాగంగానే బాలికల కొరకు వసతి గృహం ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. విద్యార్దినిలు ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రమేష్ దంపతులతో పాటు గోగికార్ రాంలక్ష్మణ్, వరలక్ష్మి, సంతోష్ పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం.





- గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ.

**ఖమ్మం వెంకటాపాలెం సెప్టెంబర్ 12 మీ వార్త:** ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం వెంకటాపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ సహకారంతో, భట్టి విక్రమార్క యువసేన అధ్యక్షుడు కిలారు అనిల్ కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన శిబిరంలో హైదరాబాద్ లక్డికాపూల్ లోని ట్రాపికల్ హాస్పిటల్ ఫోర్టీస్ హాస్పిటల్ వైద్య బృందం ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఖమ్మం ఆర్టీఏ నెంబర్ గజ్జల వెంకన్న పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. అనంతరం డాక్టర్ జహీరా మహమ్మద్ చారిటబుల్ ట్రస్ట్, ఐసిఎస్ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం కొనసాగింది. ఈ శిబిరంలో బరువు, బీపీ చెకప్, జిఆర్బిఎస్, ఈసీజీ , 2డి ఎకో వంటి అన్ని రకాల పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. వైద్యుల సలహా మేరకు అవసరమైన వారికి మరిన్ని పరీక్షలు కూడా ఉచితంగా అందజేసారు. ఈ మెగా శిబిరంలో కార్డియాలజీ, గైనకాలజీ, పల్మనాలజీ, ఆర్థోపెడిక్స్, మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, జనరల్ ఫిజీషియన్ విభాగాలకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని రోగులకు ఉచితంగా వైద్య సేవలు, సలహాలు, సూచనలు అందించారు. గ్రామంలోని ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి శ్రీనివాస్, కిలారు వెంకటరమణ, వై.మురళీకృష్ణ,తగరం నాగరాజు, తగరం రాంబాబు, శ్రీకాంత్, హర్ష, దుర్గ, నాగరాజు, భరత్ తివారి తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పూర్తి చేయాలి.

- జిల్లాలో అత్యాధునిక సదుపాయాలతో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం.
- నూతనంగా నిర్మించే నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**ఖమ్మం సెప్టెంబరు 12 మీ వార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.మధిర నియోజకవర్గం పరిధిలోని బోనకల్ మండలం లక్ష్మీపురంలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్కూల్ నిర్మాణంలో హాస్టల్స్ భవనాలు, అకడమిక్ బ్లాక్‌లు, డార్మెటరీ భవనం, వంటగది, భోజనశాల, ప్రధాన నివాస గృహం, క్వార్టర్స్ నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియోజక వర్గానికి ఒకటి చొప్పున జిల్లాలో ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్కో ఇంటిగ్రేటెడ్ గురుకులాన్ని రూ.200 కోట్ల నిధులతో 25 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఒకే కుటుంబంలా కలిసి





చదువుకునేలా ఈ పాఠశాలల నిర్మాణ పనులు మమ్మురంగా జరుగుతున్నాయని తెలిపారు. అందులో భాగంగానే మధిర నియోజక వర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి అగ్రిమెంట్ ప్రకారం స్కూల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించేలా అత్యాధునిక మౌళిక వసతులతో ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించి భవనాల అన్ని నిర్మాణాలను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హాస్టళ్లు, అకడమిక్ బ్లాకులు, అంతర్గత రహదారులు, ఇతర మౌళిక సదుపాయాల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని పూర్తిచేసి సంబంధిత శాఖకు అప్పగించాలని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అన్ని పనులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థుల రాకపోకలకు అనువుగా లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, త్రాగునీరు, విద్యుత్, పచ్చదనం వంటి మౌళిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.నిర్మాణ సంస్థలు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం చింతకాని మండలంలోని లచ్చగూడెంలో రూ.29 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట బోనకల్ తహసీల్దారు, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## గణపతి ఆకారం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం.

విశ్వశాంతి లో ఘనంగా వినాయక చవితి వేడుకలు.

**సత్తుపల్లి సెప్టెంబర్ 12 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి గణనాథుని ఆకారం విద్యార్థులకు ఎన్నో స్ఫూర్తిదాయకమైన సందేశాలను అందిస్తుందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగే





శ్వరరావు అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని శనివారం విశ్వశాంతి విద్యాలయంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తయారు చేసిన మట్టి గణపతి విగ్రహాలను ఒకచోట ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పసుపులేటి నాయేశ్వరరావు గణపతి చరిత్రను, గణనాథుని ఆకారంలోని ప్రతి అంశం విద్యార్థులకు అందించే స్ఫూర్తిదాయకమైన సందేశాలను వివరించారు.గణపతి పెద్ద తల విశాలంగా ఆలోచించాలని, చిన్న కళ్ళు ఏకాగ్రతతో దృష్టి పెట్టాలని, పెద్ద చెవులు మంచి విషయాలను శ్రద్ధగా వినాలని, పెద్ద పొట్ట విజయాపజయాలను సమానంగా స్వీకరించాలని సూచిస్తాయని తెలిపారు.గణనాథునికి ప్రత్యేక పూజల అనంతరం చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేసి వేడుకలను సందడిగా మార్చారు.ఈ కార్యక్రమంలో విశ్వశాంతి పాఠశాల యాజమాన్యశీ నరుకుల్ల సత్యనారాయణ, అవినాష్, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో కురిసిన వాన మురిసిన అన్నదాతలు.

- పంటలకు వర్షం ప్రాణం పోయడం తో వెల్లి విరిసిన ఆనందం.

**కామేపల్లి సెప్టెంబర్ 12 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం లో శనివారం భారీ వర్షం కురవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. గత కొన్ని రోజులుగా వర్షాలు లేక





ఎండిపోయిన పంట పొలాలకు కురిసిన భారీ వర్షం ప్రాణం పోసింది. పంటలు వాడిపోతున్న తరుణంలో కురిసిన వర్షం అన్నదాతలకు ఎంతో ఊరటనిచ్చింది. మండల పరిధిలోని గ్రామాల్లో వర్షం కురవడంతో పంట పొలాల్లోకి నీరు చేరింది. దీంతో పంటలకు అవసరమైన తేమ శాతం అందడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యంగా వర్షాధారంగా సాగు చేస్తున్న రైతులకు ఈ వర్షం ఎంతో ప్రయోజనకరంగా మారింది. ఇటీవల వర్షాభావ పరిస్థితు లతో ఆందోళనకు గురైన రైతులు భారీ వర్షంతో పంటలు కోలుకుంటాయని ఆశాభావం ను వ్యక్తం చేశారు.మరికొన్ని రోజులు ఇదే విధంగా వర్షాలు కురిస్తే పంటలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని రైతులు పేర్కొంటున్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి



**పరిగి** : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పూడూరు మాజీ జెడ్పీటీసీ మేఘామాల ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, తగిన జాగ్రత్తలు పాటిస్తూ వినాయక చవితి వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పరిగి నియోజకవర్గ ప్రజలకు ముందస్తుగా శ్రీ సిద్ధి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## యువతతో ఆత్మీయంగా మెతుకు ఆనంద్..

నవాబుపేటలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి సందడి

**వికారాబాద్** : నవాబుపేట మండలంలో నిర్వహించిన ఓ ప్రైవేట్ ఫంక్షన్‌కు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో కలిసి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక యువతతో మెతుకు ఆనంద్ ఆత్మీయంగా మమేకమై వారితో కొద్దిసేపు మాట్లాడారు. యువత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఆయన, వారి సమస్యలు, స్థానిక పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా యువతతో సరదాగా ముచ్చటిస్తూ ఆత్మీయ వాతావరణాన్ని నెలకొల్పారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మెతుకు ఆనంద్ కలిసి కార్యక్రమానికి హాజరు కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ ఉత్సాహం నెలకొంది

## బిజినెస్

### టాటా పంచ్ మరింత ప్రియం..
### రూ 20 వేల వరకు రేటు పెంచిన సంస్థ




**న్యూఢిల్లీ :** దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఈవీ మాడళ్లలో ఒకటైన పంచ్ ఈవీ ధరను మరోసారి పెంచింది టాటా. ఈ మాడల్ ధరను రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు సవరిస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. దీంతో ఈ కారు ధర రూ.9.79 లక్షల నుంచి రూ.12.99 లక్షల మధ్యలోకి చేరుకున్నది. ఈ ఏడాది ఫిబ్రవరిలో మార్కెట్లోకి విడుదల చేసినప్పుడు ఈ కారు ధర రూ.9.69 లక్షలుగా ఉండేది. వీటిలో 30 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ ధరను రూ.10 వేలు పెంచిన సంస్థ.. 40 కిలోవాట్ల బ్యాటరీ మాడల్‌ను రూ.20 వేలు సవరించింది. సింగిల్‌చార్జింగ్‌తో 30 కిలోవాట్ల బ్యాటరీ మాడల్ 375 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనుండగా, 40 కిలోవాట్ల బ్యాటరీ మాడల్ 468 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఎక్స్‌యూవీ 3ఎక్స్‌వో ఈవీ, సిట్రాయిన్ ఈసీ3, ఎంజీ కామెట్ ఈవీ, విండ్‌సర్ ఈవీలకు పంచ్ గట్టి పోటీనివ్వనున్నది.

### హీరో గ్లామర్.. ఇప్పుడు కొత్త హంగులతో..



హీరో మోటోకార్ప్.. దేశీయ మార్కెట్లో అత్యధిక అమ్మకాలు పొందుతున్న గ్లామర్ బైకుకు కొత్త అప్డేట్స్ తీసుకొచ్చింది. కంపెనీ ఇప్పుడు ఇందులో సింగిల్ ఛానల్ ఏబీఎస్, ఇంటిగ్రేటెడ్ బ్రేకింగ్ సిస్టమ్ (ఐబీఎస్)లను కలిపి రూపొందించిన కొత్త బ్రేకింగ్ సిస్టమ్ అందిస్తుంది. దీని ధర రూ. 1.01 లక్షలు (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ). 125 సీసీ సెగ్మెంట్‌లో సింగిల్-ఛానల్ ఏబీఎస్, ఐబీఎస్ వంటివాటితో వస్తున్న మొట్టమొదటి మోటార్‌సైకిల్ గ్లామర్ ఎక్స్ 125 అని హీరో పేర్కొంది. ఈ కొత్త బ్రేకింగ్ హార్డ్‌వేర్ గట్టిగా బ్రేక్ వేసినప్పుడు ముందు చక్రాలు లాక్ అవ్వకుండా నివారిస్తుంది, అదే సమయంలో ఐబీఎస్ ముందు, వెనుక బ్రేకులను అనుసంధానించడం ద్వారా బ్రేకింగ్ పనితీరును మెరుగుపరుస్తుంది. గ్లామర్ ఎక్స్ బైకులో పానిక్ బ్రేక్ అలర్ట్, హజార్డ్ ల్యాంప్స్ వంటి ఫీచర్లు కూడా కొనసాగుతున్నాయి. హీరో గ్లామర్ ఎక్స్‌లో 124.7 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజన్ ఉంటుంది. ఇది 8,250 తీజూఎ వద్ద 11.4ఎఫ్తజూ పవర్.. 6,500తీజూఎ వద్ద 10.5చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ మోటార్‌సైకిల్‌లో ఎకో, రోడ్, పవర్ అనే మూడు రైడింగ్ మోడ్‌లు ఉన్నాయి. అంతేకాకుండా.. ఇందులో క్రూజ్ కంట్రోల్ కూడా ఉంది. హీరో గ్లామర్ ఎక్స్ 125లో బ్లూటూత్ కనెక్టివిటీ, టర్న్ బై టర్న్ నావిగేషన్, కాల్, ఎస్ఎమ్ఎస్ అలర్ట్‌లతో కూడిన కలర్ టీఎఫ్‌టీ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ ఉంది. ఇతర ఫీచర్లలో ఫుల్ ఎల్ఈడీ లైటింగ్, యూఎస్బీ టైప్-సీ ఛార్జింగ్ పోర్ట్, సీటు కింద మొబైల్ స్టోరేజ్ వంటివి ఉన్నాయి. ఇంటిగ్రేటెడ్ ాూదీూతో కూడిన గ్లామర్ ఎక్స్ గన్ మెటల్ గ్రే, మ్యాట్ యాక్సిస్ గ్రే, బ్లాక్ పెర్ల్ రెడ్, బ్లాక్ టీల్ బ్లూ అనే నాలుగు రంగులలో లభిస్తుంది.

# విదేశీ మారక నిల్వల్లో భారత్ రికార్డు

## రష్యాను అధిగమించి ప్రపంచంలోనే నాలుగో స్థానానికి..!

భారతదేశ ఆర్థికవ్యవస్థ మరో కీలక మైలురాయిని అందుకుంది. ఆర్బీఐ చేపట్టిన ప్రత్యేక పథకం కారణంగా దేశంలోకి డాలర్ల ప్రవాహం రికార్డు స్థాయిలో పెరగడంతో విదేశీ మారక నిల్వలు ఆల్-టైమ్ గరిష్ఠానికి చేరాయి. దీంతో ఫారెక్స్ నిల్వలు కలిగిన దేశాల జాబితాలో రష్యాను అధిగమించి భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థానానికి ఎగబాకింది. 'బ్లూమ్‌బర్గ్' డేటా ప్రకారం.. సెప్టెంబర్ 4తో ముగిసిన వారంలో భారత ఫారెక్స్ నిల్వలు ఏకంగా 44.9 బిలియన్ డాలర్లు పెరిగి 785.7 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయి. ఈ భారీ పెరుగుదలతో ఇప్పటివరకు నాలుగో స్థానంలో ఉన్న రష్యాను భారత్ వెనక్కి నెట్టింది. ప్రస్తుతం ఈ జాబితాలో చైనా, జపాన్, స్విట్జర్లాండ్ మాత్రమే భారత్ కంటే ముందు ఉన్నాయి. ఆర్బీఐ ఈ ఏడాది జూన్ 8న ప్రవేశపెట్టిన ఫారెన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ (బ్యాంక్) డిపాజిట్ల స్పెషల్ స్వాప్ పథకానికి అనూహ్య స్పందన లభించడమే ఈ డాలర్ల వరదకు ప్రధాన కారణంగా నిలిచింది. ఈ పథకం ద్వారా కేవలం 11 వారాల్లోనే దేశంలోకి 73 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి. నిర్దేశిత లక్ష్యం గడువు కంటే ముందే నెరవేరడంతో, ఆర్బీఐ ఈ పథకాన్ని సెప్టెంబర్ 30కి బదులుగా ఆగస్టు 31నే ముగించింది. అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గడంతో దేశ పసిడి నిల్వల విలువ 2.59 బిలియన్ డాలర్లు తగ్గినా, డాలర్ల ప్రవాహం అధికంగా ఉండటంతో మొత్తం నిల్వలు భారీగా పెరిగాయి. విదేశీ మారక నిల్వలు ఇంత భారీగా పెరగడం దేశ ఆర్థికవ్యవస్థ పటిష్ఠతకు సంకేతమని, ఇది రూపాయి విలువలో హెచ్చుతగ్గులు వచ్చినప్పుడు స్థిరీకరించేందుకు ఆర్బీఐకి మరింత బలాన్ని ఇస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.



## కొత్త బంగారంగా రాగి.. పెట్టుబడిదారుల చూపంతా దీనిపైనే!

విలువైన లోహాలు అంటే.. ముందుగా మనకు గుర్తొచ్చేది బంగారం, వెండి మాత్రమే. పెట్టుబడిదారులు కూడా చాలాకాలంగా వీటినే సురక్షితమైన పెట్టుబడి మార్గాలుగా చూస్తున్నారు. అయితే.. ఇప్పుడు పరిస్థితి కొంత మారుతోంది. రాగి ధరలు భారీగా పెరుగుతూ రికార్డు స్థాయికి చేరుకోవడంతో.. కొందరు దీనిని కూడా కొత్త బంగారంగా అభివర్ణిస్తున్నారు. గత ఏడాది బంగారం ధర దాదాపు 70 శాతం, వెండి ధర ఏకంగా 150 శాతం వరకు పెరిగాయి. ఇదే సమయంలో అల్యూమినియం, పల్లాడియం, ప్లాటినమ్‌తో పాటు రాగి ధరలు కూడా గణనీయంగా పెరిగాయి.

**భారీగా పెరిగిన రాగి ధరలు**

లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో రాగి ధరలు సరికొత్త రికార్డును నమోదు చేశాయి. ఒక దశలో మెట్రిక్ టన్ను రాగి ధర 14,737 డాలర్లకు చేరింది. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.14 లక్షలకు సమానం. తవ్వకం, శుద్ధి సామర్థ్యాలకు, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌కు మధ్య అంతరం పెరుగుతుండటంతో.. రాగి ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. రాగి ధరలు పెరగడానికి అమెరికా సుంకాల ప్రభావం కూడా ఒక ముఖ్యమైన కారణం. శుద్ధి చేసిన రాగి దిగుమతులపై అమెరికా సుంకాలు పెంచే అవకాశం ఉందన్న వార్తలతో కొనుగోలుదారులు ముందుగానే పెద్ద మొత్తంలో రాగిని కొనుగోలు చేస్తున్నారు. 2026 తొలి అర్ధభాగంలో అమెరికా సుమారు 8.85 లక్షల టన్నుల రాగిని దిగుమతి చేసుకుంది. దీంతో ప్రపంచంలోని రాగి నిల్వల్లో గణనీయమైన భాగం అమెరికాకు తరలిపోయింది. ఫలితంగా లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో అందుబాటులో ఉన్న నిల్వలు తగ్గాయి. ఇది ధరలు పెరగడానికి కారణమైంది.

**ప్రధాన కారణాలు**

మార్కెట్‌లో రాగికి చాలాకాలంగా డిమాండ్ ఉంది. అయితే డిమాండుకు తగిన సరఫరా లేదు. ప్రపంచంలో ఉన్న పాత రాగి గనులు తమ ఉత్పత్తిని పెంచడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మరోవైపు ప్రధాన రాగి ఉత్పత్తి దేశాల్లో కూడా ఉత్పత్తి, రవాణాకు సంబంధించిన సమస్యలు ఎదురవుతున్నాయి. రాగికి డిమాండ్ పెరగడానికి మరో ప్రధాన కారణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. ప్రపంచవ్యాప్తంగా ఏఐ డేటా సెంటర్లు భారీగా నిర్మిస్తున్నారు. ఈ డేటా సెంటర్లలో విద్యుత్ వ్యవస్థలు, కేబుల్స్, నెట్‌వర్క్ పరికరాలు వంటి వాటిలో రాగిని విస్తృతంగా ఉపయోగిస్తారు. అంతే కాకుండా.. సౌర, పవన విద్యుత్ వంటి పునరుత్పాదక ఇంధన రంగాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థల విస్తరణ కూడా రాగికి డిమాండ్‌ను పెంచుతున్నాయి.



అంటే.. భవిష్యత్తులో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ రంగాలు పెరిగే కొద్దీ రాగి అవసరం కూడా పెరిగే అవకాశం ఉంది.

**భారీ డిమాండ్**

ఈ ఏడాది ఇప్పటి వరకు రాగి ధరలు సుమారు 16 శాతం పెరిగాయి. ముఖ్యంగా.. ఇటీవల నమోదైన రికార్డు ధరలు మార్కెట్ విశ్లేషకుల అంచనాలను కూడా మించిపోయాయి. కొన్ని ప్రముఖ బ్రోకరేజీలు 2026లో రాగి ధరలు టన్నుకు 11,000-12,000 డాలర్ల స్థాయిలో ఉంటాయని అంచనా వేసినప్పటికీ, మార్కెట్ ధరలు ఇప్పటికే ఆ స్థాయిని దాటిపోయాయి. దీంతో రాగి మార్కెట్‌పై పెట్టుబడిదారుల ఆసక్తి మరింత పెరిగింది.

# ఎడ్జ్‌బాస్టన్‌లోనూ చిత్తైన పాకిస్థాన్..

## 3-0తో సిరీస్ గెలుపొందిన ఇంగ్లండ్..!

ఎడ్జ్‌బాస్టన్ టెస్టులోనూ ఇంగ్లండ్ జయభేరి మోగించింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్లు డకౌటైనా కెప్టెన్ జో రూట్(62 నాటౌట్), జోర్డాన్ కాక్స్(59 నాటౌట్) కీలక భాగస్వామ్యంతో పాక్ ఆశలపై నీళ్లు చల్లారు. మొహమ్మద్ అబ్బాస్(2-27) నిప్పులు చెరిగినా.. ఈ జోడీ నింపాదిగా ఆడడడంతో ఆతిథ్య జట్టు 8 వికెట్ల తేడాతో విక్టరీ కొట్టింది. వరసగా మూడు మ్యాచుల్లో గెలుపొందిన ఇంగ్లండ్ 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. స్వదేశంలో ఇంగ్లండ్ పంజా విసిరింది. మూడు టెస్టుల సిరీస్‌లో సంపూర్ణ ఆధిపత్యంతో పాకిస్థాన్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. ఎడ్జ్‌బాస్టన్‌లో తొలిరోజు నుంచే పట్టుబిగించిన ఇంగ్లండ్.. నాలుగో రోజే మ్యాచ్‌ను ముగించింది. రెండో ఇన్నింగ్స్‌లో పాక్‌ను 449 పరుగులకే కట్టడి చేసి.. అనంతరం 130 పరుగుల ఛేదనకు దిగిన ఆ జట్టు ఇన్నింగ్స్ మొదటి ఓవర్లోనే ఓపెనర్లను కోల్పోయింది.

**నో బాల్ కావడంతో**

పాకిస్థాన్ పేసర్ మొహమ్మద్ అబ్బాస్(2-20) ఓవర్లో తొలి బంతికి డకెట్(0) వికెట్ కీపర్ చేతికి చిక్కగా.. ఆఖరి బంతికి ఎమిలియో గే(0)ను ఎల్బీగా వెనుదిరిగాడు. అబ్బాస్ విజృంభనతో సున్నాకే రెండు వికెట్లు పడినా కెప్టెన్ జో రూట్(62 నాటౌట్), జోర్డాన్ కాక్స్(59 నాటౌట్) లు ఒత్తిడికి లోనవ్వలేదు. 23 పరుగుల వద్ద బౌల్డయ్యాడు. కానీ, అది నో బాల్ కావడంతో రూట్ బతికిపోయాడు. పాక్ పేసర్లను ధీటుగా ఎదుర్కొన్న ఈ ద్వయం శతక భాగస్వామ్యం నెలకొల్పగా ఆతిథ్య జట్టు 8 వికెట్ల తేడాతో గెలిచింది. తద్వారా 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది ఇంగ్లండ్. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇప్పటివరకూ ఒక్క మ్యాచూ గెలవని పాక్ ఈసారి కూడా అదే తడబాటుతో మూల్యం చెల్లించుకుంది. ఇక బెన్ స్టోక్స్ వీడ్కోలు తర్వాత మళ్లీ కెప్టెన్సీ చేపట్టిన రూట్ తొలి సిరీస్‌ను ఒడిసిపట్టాడు. డాన్ లారెన్స్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా, ఓలీ రాబిన్సన్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యారు.



### మహిళల ఆసియాకప్ ఫైనల్లో నేడు శ్రీలంకతో భారత్ ఢీ

దుబాయ్: మహిళల ఆసియాకప్ టి20 టోర్నమెంట్‌లో ఎదురులేకుండా సాగుతున్న భారత జట్టు... నేడు శ్రీలంకతో ఫైనల్‌కు సిద్ధమైంది. ఇప్పటి వరకు తొమ్మిదిసార్లు ఈ టోర్నీ నిర్వహించగా... అందులో ఏడుసార్లు ట్రోఫీ చేజిక్కించుకున్న టీమిండియా... ఎనిమిదో టైటిల్‌పై గురి పెట్టింది. గత ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంక చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకున్న టీమిండియా... ఆ పరాజయానికి బదులు తీర్చుకోవాలని భావిస్తోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచి... సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. మరోవైపు శ్రీలంక కూడా గ్రూప్ దశలో అన్నీ మ్యాచ్‌లు నెగ్గి సెమీస్‌లో పాకిస్తాన్‌ను ఓడించి ఫైనల్ చేరింది. ఫామ్‌పరంగా చూసుకుంటే ఈ టోర్నమెంట్‌లో తొలిసారి భారత జట్టుకు కాస్త ప్రతిఘటన ఎదురయ్యే అవకాశాలున్నాయి. స్మృతి మంధాన, షఫాలీ వర్మ రూపంలో భారత జట్టుకు బలమైన ఓపెనింగ్ జోడీ ఉంది. స్మృతి ఇప్పటికే ఈ టోర్నీలో 'శత'క్కొట్టగా... షఫాలీ 168 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతోంది. స్పిన్‌కు సహకరిస్తున్న దుబాయ్ పిచ్‌పై ఈ జంట జట్టుకు ఎలాంటి ఆరంభం ఇస్తుందనేదే కీలకం కానుంది. వన్‌డౌన్‌లో బ్యాటింగ్ చేస్తున్న ప్రతీకా రావల్ భారీ ఇన్నింగ్స్ బాకీ ఉండగా... హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, భారతి ఫూల్మాలితో భారత బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా ఉంది. బౌలింగ్‌లో సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ కీలకం కానుంది. ఈ టోర్నీలో 11 వికెట్లు తీసి శ్రీలంక సారథి చమరి ఆటపట్టుతో కలిసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొనసాగుతున్న దీప్తి ఫైనల్లోనూ రాణించాల్సిన అవసరముంది. ఆంధ్ర అమ్మాయి శ్రీచరణి తన స్పిన్‌తో ప్రత్యర్థిని ముప్పుతిప్పలు పెడుతుండగా... పేసర్లు నందని శర్మ, క్రాంతి గౌడ్ ఫర్వాలేదనిపిస్తున్నారు. అయితే భారత జట్టుకు ఫీల్డింగ్‌లోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు శ్రీలంక జట్టు అటు బౌలింగ్, ఇటు బ్యాటింగ్‌లో సారథి చమరి ఆటపట్టుపైనే ఎక్కువ ఆధారపడుతోంది.



## స్పోర్ట్స్

### టి20ల్లో జోరు కొనసాగించేందుకు...

నేడు అఫ్గానిస్తాన్‌తో భారత్ తొలి మ్యాచ్
జోష్‌లో టీమిండియా.. సంచలనంపై అఫ్గాన్ దృష్టి
సా.గం.7.30 సోనీ స్పోర్ట్స్, సోనీ లివ్‌లలో ప్రసారం



న్యూఢిల్లీ: భారత్, అఫ్గానిస్తాన్ మధ్య మూడు టి20 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నేడు ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో తొలి పోరుకు రంగం సిద్ధమైంది. బలాబలాలను బట్టి చూస్తే ప్రత్యర్థికంటే భారత్ అన్ని విధాలా పటిష్ఠంగా ఉంది. కెప్టెన్‌గా రెండు సిరీస్‌లు కోల్పోయిన తర్వాత జింబాబ్వేతో సిరీస్ విజయాన్ని అందుకున్న శ్రేయస్ అదే జోరును కొనసాగించాలని భావిస్తున్నాడు. అన్నింటికి మించి హార్దిక్ పాండ్యా మినహా టీమిండియా రెగ్యులర్ ఆటగాళ్లతో పూర్తి స్థాయి జట్టుగా బరిలోకి దిగుతోంది. ముఖ్యంగా గాయంనుంచి కోలుకొని పునరాగమనం చేస్తున్న బుమ్రాపై అందరి దృష్టీ నిలిచింది. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో అప్పుడప్పుడు సంచలనాలతో సత్తా చాటిన అఫ్గాన్ టీమ్ ఇక్కడా తమదైన ముద్ర చూపించాలని పట్టుదలగా ఉంది. పలువురు ఐపీఎల్ ఆటగాళ్లు తమ జట్టులో ఉండటం కూడా అఫ్గాన్‌కు కొంత సానుకూలాంశం. ఈ సిరీస్‌లో ఆడుతున్న భారత జట్టే జపాన్‌లో జరిగే ఆసియా క్రీడలకు కూడా వెళుతుంది. ఈ సిరీస్‌లో ఒకే ఒక ప్రశ్న ప్రస్తుతం టీమిండియా మేనేజ్‌మెంట్ ముందు నిలిచింది. అభిషేక్ శర్మతో పాటు రెండో ఓపెనర్‌గా సంజు సామ్సన్, వైభవ్ సూర్యవంశీలలో ఎవరికి అవకాశం ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఐర్లాండ్‌తో సామ్సన్ 2 మ్యాచ్‌లు, ఇంగ్లండ్‌పై తొలి మ్యాచ్ ఆడిన తర్వాత అతడిని తప్పించి వరుసగా మూడు మ్యాచ్‌లలో వైభవ్‌ను ఆడించారు. ఆపై చివరి మ్యాచ్‌కు మళ్లీ సామ్సన్ జట్టులోకి రాగా... జింబాబ్వేతో సామ్సన్ లేకపోవడంతో వైభవ్ మూడు మ్యాచ్‌లూ ఆడాడు. ఇప్పుడు ఇద్దరు అందుబాటులో ఉన్నారు. దులీప్ ట్రోఫీలో చెలరేగిన ఇషాన్ కిషన్, తిలక్ వర్మ ఫార్మాట్‌కు తగినట్లుగా తమ బ్యాటింగ్ శైలిని మార్చుకొని చెలరేగేందుకు ఉత్సాహంగా ఉన్నారు. బ్యాటింగ్‌పరంగా జింబాబ్వేలో ఆశించిన ప్రభావం చూపలేకపోయిన కెప్టెన్ అయ్యర్ పెద్ద ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. భారత్ ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు రెగ్యులర్ పేసర్లతో బరిలోకి దిగనుండగా, పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్‌కుమార్ రెడ్డి అందుబాటులో ఉన్నాడు.

**రషీద్‌పై ఆశలు...**

భారత గడ్డపై ఆడటం అఫ్గానిస్తాన్ ఆటగాళ్లకు కొత్త కాదు. ఇక్కడి పరిస్థితులపై వారికి మంచి అంచనా ఉంది. ముఖ్యంగా రషీద్ ఖాన్ ఐపీఎల్‌లో చూపించిన ప్రభావం అసాధారణం. వన్డేల్లో రషీద్ బౌలింగ్‌లో పదును కనిపించకపోయినా, టి20ల్లో అతను ఎప్పుడైనా ప్రమాదకారి. గుర్బాజ్, నబీ, అజ్మతుల్లా, ముజీబ్, నూర్, నవీన్, ఫారుఖీ వంటి ఐపీఎల్ ఆటగాళ్లతో జట్టు నిండి ఉంది. ఈ నేపథ్యంలో అఫ్గాన్‌పై ఉదాసీనత ప్రదర్శిస్తే టీమిండియాకు ఇబ్బంది ఎదురు కావచ్చు. కొత్త కెప్టెన్ ఇబ్రహీమ్ నాయకత్వంలో టీమ్ ఈ సిరీస్‌కు సిద్ధమైంది.